

# పట్టుదల మీది.. ప్రోత్సాహం నాది

**పేద విద్యార్థుల ఫీజు చెల్లిస్తున్న ఎమ్మెల్యే బండారి**

**రామంతాపూర్:** గోకుల్‌నగర్‌కు చెందిన నెల్లి నిరోనిక శ్రీరామ కాలనీకి చెందిన పల్లెకు వైష్ణవి నిరుపేద కుటుంబాలకు చెందిన ఈ విద్యార్థినులు ఇటీవల నిర్వహించిన నీట్ ఎంబీబీఎస్ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. నిరుపేదలైన ఈ విద్యార్థినుల ఫీజులు కట్టడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదివారం వైద్య విద్యలో సీటు పొందిన వారి ఇంటికెళ్లి మొదటి సంవత్సరం ఫీజు చెక్కులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో జనాభాకు తగినట్లుగా సురక్షితులైన వైద్యులు లేకపోవడంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే విషయాన్ని గమనించి వైద్య విద్యకు ప్రోత్సాహం ఇస్తున్నామన్నారు. మెడిసిన్‌లో సీటు సంపాదించే విద్యార్థులకు తాను అండగా ఉండి ఆర్థిక చేయూతనిస్తానన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ లక్ష్మణారెడ్డి, మాజీ కార్పొరేటర్ నాగేశ్వర్‌రావు, బీఆర్ఎస్ నేతలు ప్రభాకర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, చాంద్ పాషా, రాజుయాదవ్, లక్ష్మి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ నిజాయితీ

- ప్రయాణికురాలి పర్సు పోలీసులకు అందజేత
- ఆమెకు తిరిగి అప్పగించిన పోలీసులు



ఇన్‌స్పెక్టర్ ఎలక్షన్‌రెడ్డికి పర్సును అందజేస్తున్న డ్రైవర్ వెంకటేశ్వర్లు

**ఉప్పల్:** ఉబర్ ఆటోవాలా తన నిజాయితీని చాటుకున్నాడు. ప్రయాణికురాలు తన ఆటోలో మరిచిపోయిన పర్సును తీసుకొచ్చి ఉప్పల్ పోలీసులకు అందజేసి నిజాయితీని నిరూపించుకున్నాడు. వివరాల ప్రకారం.. ఆదివారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో ఉప్పల్ ప్రాంతానికి చెందిన గొల్లపల్లి శిల్పా రామంతాపూర్‌లో ఉబర్ ఆటోను బుక్ చేసుకుని ఉప్పల్‌లో దిగింది. అదే ఆటోలో విలువైన వస్తువులు, నగదు ఉన్న పర్సును మరిచిపోయింది. దీంతో ఆమె ఉప్పల్ పోలీసులను ఆశ్రయించగా.. అప్రమత్తమైన పోలీసులు వివరాల కోసం ఆరా తీస్తున్నారు. ఈ క్రమంలో డ్రైవర్ రమావత్ వేంకటేశ్వర్లు తాను బీఎస్‌రెడ్డినగర్ ఉన్నానని, ప్రయాణికురాలి వస్తువులను పోలీసులకు అందజేస్తానని చెప్పాడు. అన్నట్టుగానే ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ ఎలక్షన్‌రెడ్డికి అందజేశాడు. దీంతో బాధితురాలికి తిరిగి ఆమె వస్తువులను అప్పగించారు. పర్స్‌లో నగదు రూ. 40,000, 7 తులాల బంగారం ఉండటంతో ఆటో డ్రైవర్ నిజాయితీని పోలీసులు ప్రశంసించారు.



పారిశుద్ధ్య కార్యక్రమంలో కార్పొరేటర్ రజిత, డీసీ అంజనేయులు

# భగాయత్‌లో పారిశుద్ధ్య డ్రైవ్

**ఉప్పల్:** ఉప్పల్ భగాయత్‌లో పారిశుద్ధ్యం అధ్వానంగా మారడంతో స్థానికులు పలుమార్లు జీహెచ్ఎంసీ కమిషనర్, కార్పొరేటర్ దృష్టికి పారిశుద్ధ్య సమస్యను తీసుకెళ్లారు. ఎట్టకేలకు ఆదివారం స్పందించిన అధికారులు ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డితో కలిసి డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, పారిశుద్ధ్య కార్మికులందరూ కలిసి ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌ను నిర్వహించారు. శానిటరీ సూపర్‌వైజర్ నర్సింగరావు, రాజేశ్వర్‌రెడ్డి, ఈగ సంతోష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు కృషి

**బోడుప్పల్:** దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ అన్నారు. 19వ డివిజన్‌లో రూ.90లక్షలతో అభివృద్ధి పనులు, 15వ డివిజన్ అమ్మసాని వెంకట్‌రెడ్డినగర్‌లో రూ. 8 లక్షలతో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అన్ని డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు వెల్లడించారు. తాగునీరు, రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పారిశుద్ధ్యం, విద్యుత్‌కు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ప్రస్తుతం శంకుస్థాపన చేసిన పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతికిశోర్‌గౌడ్, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు సామల పవన్ రెడ్డి, కొత్త దుర్గమ్మగౌడ్, డివిజన్ ఇన్‌చార్జి బొమ్మక్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న మేయర్ అజయ్‌యాదవ్

## బ్రాహ్మణ సేవా వాహిని సేవలు విస్తరిస్తాం



**మల్కాజిగిరి:** బ్రాహ్మణ సేవా వాహిని సేవలను విస్తరిస్తామని రాష్ట్ర అధ్యక్షుడు రఘుకిరణాచార్యులు అన్నారు. ఆనంద్‌బాగ్‌లో రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్రాహ్మణుల ఐక్యత, అభివృద్ధి కోసం సేవా వాహిని పనిచేస్తుందన్నారు. జోనల్ డివిజన్ స్థాయిలో కమిటీని బలోపేతం చేస్తున్నామన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ పతంజలిశర్మ, ప్రధాన కార్యదర్శి అభిషేక్‌శర్మ, ఉపాధ్యక్షుడు రాకేష్, సందీప్‌శర్మ, రాఘవేంద్రశర్మ, శ్రీకరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## అవార్డుల ప్రదానోత్సవం

**మేడిపల్లి:** బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఆధ్వర్యంలో బీఎస్ఎస్ చాణిక్య వేదికగా నవంబర్ 3, 2024న ఆదివారం ఆనంద్‌బాగ్ క్రాస్‌రోడ్డులో బృందావన్ గార్డెన్‌లో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొని సభను ప్రారంభిస్తానరని నిర్వాహకులు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి బ్రాహ్మణులంతా కుటుంబసమేతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## సప్తగిరి హిల్స్ నూతన కమిటీ ఏకగ్రీవం



నూతన కమిటీ ప్రతినిధులు

**బోడుప్పల్:** సప్తగిరి హిల్స్ కాలనీ సర్వసభ్య సమావేశం ఆదివారం జరిగింది. పాత కమిటీని రద్దు చేసి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ వ్యవస్థాపక అధ్యక్షులుగా బి. శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులుగా అల్లూరి సత్తయ్య, అధ్యక్షులుగా శేఖర్, ఉపాధ్యక్షులుగా రామ్‌గోపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎస్. శ్రీనివాస్, కోశాధికారిగా ఎం. సంతోష్‌గుప్తా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ ప్రతినిధులను 23వ డివిజన్ కార్పొరేటర్ రాసాల వెంకటేష్‌యాదవ్ అభినందించారు. కాలనీవాసులంతా ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు.

## అనన్య ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ఎండీపై చీటింగ్ కేసు

**బంజారాహిల్స్:** ఒప్పందం ప్రకారం తమకు స్థలాలు రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో పాటు కోట్లాది రూపాయలు తీసుకున్న తర్వాత కూడా ఇబ్బందులకు గురిచేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాల్సిందిగా బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు అనన్య ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ రాజ్‌కుమార్ రాయ్‌పై చీటింగ్ కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే..బంజారాహిల్స్ రోడ్డునెంబర్-10లో ఉన్న హెచ్ఎస్ఆర్ హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ దూరెడ్డి ధీరజ్ 2018లో అబ్దుల్లాపూర్‌మెట్‌లో 34 ఎకరాల 25 గుంటల స్థలాన్ని అనన్య ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ నుంచి కొనుగోలు చేశాడు. ఇందుకు గాను రూ.8.37 కోట్లు అనన్య ప్రాజెక్ట్స్ ఎండీ రాజ్‌కుమార్‌రాయ్‌కు చెల్లించాడు. అయితే ఈ స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయకపోగా తమను బెదిరింపులకు గురిచేస్తున్నారని, అసాంఘిక పద్ధతుల్లో తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ధీరజ్ ఫిర్యాదులో పేర్కొన్నాడు. రాజ్‌కుమార్‌రాయ్ అక్రమాలకు, చట్టవిరుద్ధమైన కార్యక్రమాలతో పాల్పడడమే కాకుండా ఈ విషయాన్ని దాటవేస్తూ వస్తున్నాడని ఆరోపించారు. ఈ మేరకు పోలీసులు రాజ్‌కుమార్ రాయ్‌పై ఐపీసీ 406, 420, 506 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల కమిటీ కసరత్తు

**కాప్రా:** ఉప్పల్ నియోజకవర్గంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల కోసం కమిటీ ఏర్పాటుకు కసరత్తు ప్రారంభించారు. దీనిలో భాగంగానే ఆదివారం ఏఎస్‌రావునగర్‌లో డివిజన్ అధ్యక్షుడు కౌశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల కోసం కమిటీ ఏర్పాటుకు ఆసక్తిగల వారు ముందుకు రావాలని కోరారు. రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. ఉప్పల్ నియోజకవర్గం ప్రజలకు కూడా ప్రభుత్వ ఫలాలు అందేందుకు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మందముల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నాయకులు శ్రీకాంత్ రెడ్డి, పాకాల రాజు, భూపాల్ రెడ్డి, అజీజ్ బాషా, లింగం, అనిల్, నర్సింహ, కిరణ్, మామిడి శ్రీను, విజయేందర్‌స్వామి పాల్గొన్నారు.

## పేదింటి అమ్మాయికి అండగా..

– పుస్తె మెట్టెలు అందజేత

**గౌతంనగర్:** గౌతంనగర్‌కు చెందిన పేదింటి అమ్మాయి పెళ్లికి మానవసేవే–మాధవసేవ వాట్సాప్ ప్రతినిధులు అండగా నిలిచారు. పేదకుటుంబానికి చెందిన పోతుగంటి రవీందర్, రమాదేవీల కుమార్తె కావ్య వివాహానికి గ్రూప్ సభ్యులు కుమ్మరి రాజు, మహ్మద్ రషీద్, ఉదారి లక్ష్మణ్‌యాదవ్, ఉదారి సత్యనారాయణలతో పాటు మరి కొంత మంది గ్రూప్ సభ్యుల సహకారంతో ఆదివారం కావ్య తల్లిదండ్రులకి పుస్తె మెట్టలను అందజేశారు. గ్రూప్ సభ్యులు అనిత తదితరులు ఉన్నారు.

## ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన



**ఉప్పల్:** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. డాక్టర్ జ్యోతి శేఖర్ శిష్యబృందంచే నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ముఖ్య అతిథిగా నాట్య గురువు నిర్మల ప్రభాకర్ హాజరై కళాకారులను అశీర్వదించారు.

## వ్యక్తి ఆత్మహత్య



నాగేందర్ (ఫైల్)

**మల్కాజిగిరి:** మనస్తాపంతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై శంకర్ తెలిపిన వివరాల ప్రకారం .. జెఎల్ఎస్ నగర్‌కు చెందిన కుకుట్ల నాగేందర్ (39) నివాసం ఉంటున్నాడు. కొన్నేళ్ల క్రితం కుమార్తెపై అనుచితంగా ప్రవర్తించడంతో మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ప్రస్తుతం కేసు ట్రయిల్ నడుస్తుంది. అప్పటి నుంచి మద్యానికి బానిసై ఎలాంటి పనిచేయకుండా తిరిగేవాడు. అతడు ఉండే ఇంటిపై అంతస్తులో అతడి సోదరుడు నాగేంద్ర నివాసం ఉంటున్నాడు. ఈనెల 19న రాత్రి నాగేందర్ తల్లి చంద్రకళ అన్నం వడ్డించి నిద్రకు ఉపక్రమించింది. ఆదివారం ఉదయం నాగేందర్ కోసం వచ్చి చూసేసరికి ఉరేసుకుని కనిపించాడు. వెంటనే తల్లి, సోదరుడు కిందికి దించి చూసేసరికి మృతి చెందాడు. మృతుడి మానసిక స్థితి సరిగ్గా లేదని వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వేర్వేరు ఘటనల్లో సెల్‌ఫోన్ల చోరీ

– నెలలోపు మూడు సంఘటనలు

**మల్కాజిగిరి:** ప్రజలను ఏమార్చి సెల్‌ఫోన్లు చోరీ జరుగుతుండటంతో మల్కాజిగిరి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. పీవీఎన్ కాలనీకి చెందిన తేజ అనే వ్యక్తి ఆనంద్‌బాగ్‌లో పాలు కొనుగోలు చేయడానికి వచ్చాడు. రెండు ద్విచక్ర వాహనాల మీద వచ్చిన గుర్తు తెలియని వ్యక్తుల్లో ఇద్దరు పాల దుకాణం వద్దకు వచ్చి తేజను ఏమార్చి సెల్‌ఫోన్ ఎత్తుకెళ్లారు. వెంటనే గుర్తించి వారిలో ఒకరిని పట్టుకోడానికి యత్నించగా.. వాహనం అక్కడే వదిలిపెట్టి పారిపోయాడు.

**మరో ఘటనలో..**

ఈస్ట్ ఆనంద్‌బాగ్‌కు చెందిన కుమార్ అనే వ్యక్తి కూరగాయలు కొనడానికి వెళ్లిన సమయంలో ఏమార్చి సెల్ ఫోన్ కాజేశారు. గతనెల వేంకటేశ్వరనగర్‌కు చెందిన సోమనారాయణ సెల్‌ఫోన్‌ను పాన్‌షాప్ వద్ద దొంగతనం చేశారు. సీసీ పుటేజీల ఆధారంగా పోలీసులు విచారణ జరుపుతున్నారు. సెల్‌ఫోన్స్ చోరీ కోసం వచ్చిన గుర్తు తెలియని యువకులు మొఖానికి మాస్క్‌లు, తలకు హెల్మెట్, నెంబర్ ప్లేట్ లేని వాహనాలను ఉపయోగించినట్లు సమాచారం.

# చర్లపల్లి టెర్మినల్‌ సమీపంలోని రోడ్లను రీ సర్వే చేయండి

కాప్రా: చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ ఉత్తరం వైపు రోడ్ల విస్తరణపై రీ సర్వే చేయాలని కేంద్రమంత్రి కిషన్‌ రెడ్డిని కలిసి మహాలక్ష్మినగర్‌ కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు. మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేంద ర్‌తో కలిసి ఆదివారం చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను కేం ద్రమంత్రి కిషన్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భం గా కేంద్రమంత్రిని కలిసిన కాలనీవాసులు రైల్వే స్టేషన్‌ వెనుకవైపు ఉన్న ప్రతిపాదిత 80 ఫీట్ల రోడ్ల విస్తరణతో తమ ఇళ్లను కోల్పోతామని వివరిం చారు. ఉత్తరం వైపు నుంచి రైల్వే టెర్మినల్‌కు చేరుకు నేందుకు ప్రత్యామ్నాయ మార్గాలున్నాయని, వాటిని విస్తరించుకుంటే మహాలక్ష్మినగర్‌ కాలనీలోని 30 ఫీట్ల రోడ్లను విస్తరించాల్సిన అవసరం ఉండదని తెలిపారు. చర్లపల్లి పీఎస్‌ ఎదురుగా ఉన్న 40 ఫీట్ల రోడ్డును వినియోగిస్తే స్వల్ప భూసేకరణతో ప్రయా ణికులకు సౌకర్యాలు కల్పించవచ్చని, దీనికితోడు ఆ రోడ్డును నేరుగా రైల్వే టెర్మినల్‌ ఫుట్‌ ఓవర్‌ బ్రిడ్జికి అనుసంధానంగా ఉందని తెలిపారు. దీనితో పాటు రైల్వే టెర్మినల్‌ ఫ్లాట్‌ఫామ్‌కు ఆనుకుని ఉన్న హిందుస్తాన్‌ కేబుల్స్‌కు చెందిన 100 ఫీట్ల రోడ్డును వినియోగించుకుం టే ఎవరికీ నష్టం ఉండద న్నారు. మహాలక్ష్మినగర్‌ కాలనీ రోడ్డు విస్తరణను విరమించుకుని ప్రత్యా మ్నాయ మార్గాలతో రైల్వే ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలని కోరారు. స్థానిక కాలనీవాసులు అశోక్‌, హరినాథ్‌, నాగేశ్వర రావు, ఫణి, జాన్‌, నీరజ, అన్నపూర్ణ, రేణుక, ఉమారాణి, స్వర్ణ, లహరి, పద్మావతి తదితరులున్నారు.


కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ ఈటలతో మహాలక్ష్మినగర్‌ కాలనీవాసులు

## జాతీయ స్థాయి పోటీల్లో చాంపియన్‌షిప్‌


సర్టిఫికెట్లతో విద్యార్థులు

బోడుప్పల్‌: అకడమిక్‌ హైట్స్‌ పబ్లిక్‌ స్కూల్‌ బోడుప్పల్‌ విద్యార్థులు హరియా ణాలో జాతీయస్థాయిలో జరిగిన 11వ మెగా కాంపిటేషన్‌ పోటీల్లో చాంపియ న్‌షిప్‌ ట్రోఫీని కైవసం చేసుకున్నారు. ఈ విజయోత్సవాన్ని బోడుప్పల్‌లో ఆది వారం విద్యార్థులు, వారి తల్లిదండ్రుల సమక్షంలో నిర్వహించుకున్నారు. ఏసీపీ చక్రపాణి, ఇన్‌స్పెక్టర్‌ గోవిందరెడ్డి హాజరై విద్యార్థులకు పతకాలు, సరి ఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించేందుకు ప్రత్యేక శిక్షణ ఇప్పించాలన్నారు. కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు ప్రత్యేక నిధులు కేటాయించి వారిని ప్రోత్స హిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ విజయం మరిన్ని విజయాలకు నాంది పలకాలని ఆకాంక్షించారు. టెక్నికల్‌ డైరెక్టర్‌ ఆఫ్‌ ఆపరేషన్స్‌ కౌశిక్‌రెడ్డి, సీని యర్‌ ప్రిన్సిపాల్‌ సునీత, ప్రిన్సిపాల్‌ నీలిమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీహాల్‌ నిర్మాణానికి భూమిపూజ


భూమిపూజ చేస్తున్న కార్పొరేటర్‌ రమా వెంకటేష్‌యాదవ్‌

బోడుప్పల్‌: 24వ డివిజన్‌ పరిధిలోని గణేష్‌నగర్‌ కాలనీలో ఆదివారం కమ్యూని టీహాల్‌ భవన నిర్మాణానికి ఆది వారం స్థానిక కార్పొరేటర్‌ గుర్రాల రమా వెంకటేష్‌యా దవ్‌ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ.. కాలనీ ప్రజల అవసరా లను దృష్టిలో ఉంచుకుని తమ ప్లాట్‌లోని కొంత స్థలాన్ని దానంచేసి కమ్యూనిటీహాల్‌ నిర్మాణం చేపడుతున్నట్లు వివ రించారు. కమ్యూనిటీహాల్‌ నిర్మాణ ఖర్చులను కాలనీ వాసులు, కార్పొరేటర్‌ కలిసి పనులు చేపడుతున్నట్లు వివరించారు. త్వరలో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.


సన్మానం

కాప్రా: మేడ్చల్‌, మల్కాజ్‌గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్‌ కమిటీ వైస్‌ చైర్మన్‌గా విఠల్‌నాయక్‌ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం ఏఎస్‌రావున గర్‌ డివిజన్‌లో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. విఠల్‌ నాయక్‌తో పాటు డైరెక్టర్‌గా ఎన్నికైన పూర్ణయాదవ్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలి పారు. డివిజన్‌ పార్టీ కాంగ్రెస్‌ నేతలు పాల్గొన్నారు.

## రూ.63 లక్షలతో సీసీరోడ్డు పనులు


పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బండారి

ఉప్పల్‌: చిలుకానగర్‌ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్‌ బన్నాల గీతాప్రవీణ్‌తో కలిసి ఆదివారం శంకు స్థాపన చేశారు. డివిజన్‌ పరిధిలోని శ్రీనగర్‌కాలనీ, ప్రశాంత్‌నగర్‌, తదితర ప్రాం తాల్లో సుమారు. రూ.63 లక్షలతో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో అన్ని డివిజన్లను అభివృ ద్ధి చేస్తానని, ప్రాధాన్యత క్రమంలో ప్రతి డివిజన్‌లో మౌలిక సదుపాయాలను కలి ్పస్తామని హామీ ఇచ్చారు. సీసీరోడ్డుతో పాటు సీవరేజ్‌ సమస్యలను పరిష్కరిస్తా మన్నారు. బీఆర్‌ఎస్‌ నేతలు బన్నాల ప్రవీణ్‌ముదిరాజ్‌, శ్రీనగర్‌కాలనీ అధ్య క్షుడు విజయమోహన్‌, నేతలు కొండల్‌రెడ్డి, పాపిరెడ్డి, పల్లె నర్సింగరావు, అల్లిబిల్లి మహేందర్‌, చేర్యాల శ్రీనివాస్‌ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత బోన్‌ డెన్సిటీ పరీక్ష



అల్వాల్‌: వెంకటాపురం ఎస్డీ క్లినిక్‌లో డాక్టర్‌ సాయిదినేష్‌ తాటికొండ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత బోన్‌ డెన్సిటీ పరీ క్షలు నిర్వహించారు. సామాజిక న్యాయకా ర్యకర్త తాటికొండ పట్టాభి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఉదయం 10 నుం చి 12 గంటల వరకు దాదాపు 100 మందికి పరీక్షలు నిర్వహించినట్లు తెలి పారు. డాక్టర్‌ సౌజన్య, క్లినిక్‌ సిబ్బంది అనిత తదితరులు పాల్గొన్నారు.

## అప్రకటిత విద్యుత్‌ కోతలు !

ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వినియోగదారులు

ఉప్పల్‌: ఎలక్ట్రిసిటీ హబ్సిగూడ డివిజన్‌ పరిధిలోని పలు ప్రాంతాల్లో అప్రకటిత విద్యుత్‌ కోతలు నిర్వహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇష్టానుసారంగా విద్యుత్‌ సర ఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పలువురు వాపోతు న్నారు. కాంగ్రెస్‌ ప్రభుత్వం వచ్చిన కొత్తలో ఈ పరిస్థితి ఉం డేదని మధ్యకాలంలో కాస్త మెరుగు పడినా.. తిరిగి అదే పద్ధతిలో అనధికార విద్యుత్‌ కోతలు విధిస్తున్నారని పలు కాలనీల అసోసియేషన్ల ప్రతినిధులు విమర్శిస్తున్నారు.

### అధికారుల్లో అవగాహన రాహిత్యం..

కింది స్థాయి అధికారుల అవగాహన రాహిత్యం వల్ల విద్యుత్‌ సరఫరాలో అంతరాయం కారణంగా నిత్యం స్థానికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గతంలో అరగంట విద్యుత్‌ కట్‌ చేయాలన్నా.. ఉన్నతాధికారుల అనుమతి తీసుకుని కోతలు విధించే వారు. ఇప్పుడా పరిస్థితి లేకుండా ఏఈ పరిధిలోనే ఎవ్వరికి వారు తమకు తోచిన విధంగా విద్యుత్‌ కోతలు విధిస్తున్నారని స్థాని కులు చెబుతున్నారు. అంతరాయం ఏర్పడటానికి ముం దు ప్రజలను అప్రమత్తం చేసి ఆ తరువాతనే విద్యుత్‌ కోతలు విధించాలని నిబంధనలు ఉన్నప్పటికీ అధికా రులు మాత్రం అవేమి పట్టించుకోకుండా కోతలు విధిస్తు న్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా విద్యుత్‌ సరఫరాకు అంతరాయం కలిగితే ముందస్తు సమాచారం ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

### విద్యుత్‌ స్తంభాలను ఢీకొట్టిన వాహనం..

రామంతాపూర్‌ : పరిధిలోని ఇందిరానగర్‌ మార్కం డేయ స్వామి దేవాలయం వద్ద శనివారం అర్ధరాత్రి ఓ గుర్తు తెలియని వాహనం విద్యుత్‌ స్తంభాలను ఢీకొ ట్టడం వల్ల స్తంభాలు కింద పడిపోయి విద్యుత్‌ తీగలు తెగిపోయాయి. దీంతో రామంతాపూర్‌ విద్యుత్‌ సబ్‌స్టే షన్‌ పరిధిలోని నెహ్రూనగర్‌ ఇంద్రానగర్‌ దాదాపు 5 గంటల సేపు విద్యుత్‌ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. స్థానిక విద్యుత్‌ సబ్‌స్టేషన్‌ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి తిరిగి విద్యుత్‌ సరఫరాను పునరుద్ధరించారు. ఈ సం దర్భంగా సబ్‌స్టేషన్‌ ఏఈ రాములు మాట్లాడుతూ.. విద్యుత్‌ స్తంభాలను ఢీకొట్టిన వాహనాన్ని గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

# ముదిరాజ్‌లు రాజకీయంగా ఎదగాలి




కాప్రా: తెలంగాణలో అత్యధిక సంఖ్యలో ఉన్న ముదిరాజ్‌లు రాజకీయంగా మరింత ఎదగాలని శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌ బండా ప్రకాష్‌ముదిరాజ్‌, బీజేపీ ఎంపీ ఈటల రాజేం దర్‌ అన్నారు. దసరా ఉత్సవాల సందర్భంగా కుషాయిగూడ ముదిరాజ్‌ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం చక్రీపురంలోని సిరీ గార్డెన్‌లో అలయ్‌-బలయ్‌ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. ముదిరాజ్‌ల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామన్నారు. ముదిరా జ్‌ల ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి కూడా తమ వంతు సహాయ సహకారాలుంటాయని, స్థలం ఉంటే భవన నిర్మా ణాలకు నిధులు అందజేస్తామన్నారు. ఉప్పల్‌ ఎమ్మెల్యే బం డారి లక్ష్మారెడ్డి, ముదిరాజ్‌ మహాసభల అధ్యక్షుడు చొప్పర శంకర్‌ముదిరాజ్‌, ఉపాధ్యక్షులు మోర రవికాంత్‌, యువజన అధ్యక్షుడు పండగ బాలు ముదిరాజ్‌, మేడ్చల్‌ జిల్లా అధ్య క్షుడు కృపాసాగర్‌, కార్పొరేటర్‌ బొంతు శ్రీదేవి, ముదిరాజ్‌ సంఘం నాయకులు గణేష్‌ ముదిరాజ్‌, నగేష్‌ ముదిరాజ్‌, విజయ్‌, కుషాయిగూడ ముదిరాజ్‌ సంఘం అధ్యక్షుడు పిట్టల నాగరాజ్‌ముదిరాజ్‌, కార్యదర్శి గడ్డల పాండు ముది రాజ్‌, సభ్యులు ప్రేమ్‌ముదిరాజ్‌, శేఖర్‌, శ్రీకాంత్‌ తదిత రులు పాల్గొన్నారు.

## అభినందన

గౌతంనగర్‌: జాతీయ ఎస్సీ కమిషన్‌ సభ్యులు వడ్డేపల్లి రాం చందర్‌ను ఆదివారం గౌతంనగర్‌ డివిజన్‌కు చెందిన మాల మహానాడు ఆఫ్‌ ఇండియా జాతీయ కార్యదర్శి ఎడ్ల మోహ న్‌బాబు, మేడ్చల్‌ జిల్లా అధ్యక్షులు నరహరిరావు, మైనార్టీ నాయకులు మహ్మద్‌ షరీఫ్‌, తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి అధ్యక్షులు మల్లన్న, రామ్‌చందర్‌లు కలిసి అభినందనలు తెలిపారు.


వడ్డేపల్లి రామ్‌చందర్‌ను అభినందిస్తున్న దృశ్యం